# పద్దు వేతనాలకై మోడల్ స్కూల్స్ టీచర్స్ సంఘాల ఐక్యవేదిక సమావేశం



**ప్రజా దీవెన, హనుమకొండ :** మోడల్ స్కూల్స్ సంఘాల ఐక్య వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా సన్నాహక సమావేశం హన్మకొండ లోని TSUTF సమావేశ మందిరం లో ఎస్. విట్టల్ గారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఐక్య వేదిక స్టీరింగ్ కమిటీ మెంబెర్స్ బిరిగెల కొండయ్య, అరవింద్ ఘోష్, చింత శివప్రసాద్, సిలివేరి మహేష్, బత్తిని సత్యనారాయణ గౌడ్, ఆరిఫ్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ లో మోడల్ స్కూల్స్ ను అధ్రప్రదేశ్ లో లాగా విద్యాశాఖ లో విలీనం చేయాలని, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, నోషనల్ సర్వీస్ ఇవ్వాలని హిందీ పీజీటీ పోస్ట్ ను మంజూరు చేయాలని, తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, స్పాట్ వాల్యుయేషన్ లో సీ. ఎస్., డి.ఓ., సీ. ఈ., ఎస్. ఈ., లుగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని, ప్రిన్సిపాల్స్ కు ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా ఐక్యవేదిక ను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో జీ. రాజశ్రీ, శశి కుమారి, సంధ్య, హైమావతి, రుద్రమదేవి, నీలాద్రి, డి.బాలకిషన్, కిరణ్, శ్రీధర్ గౌడ్,శ్రీకాంత్, విశ్వనాథ్, సరోజ, సుధాకర్ రెడ్డి, వెంకన్న, వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, నారా శ్రీనివాస్, మోహన్ రావు మరియు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేడు మోటకొండూర్‌కు మంత్రులు కోమటిరెడ్డి, అడ్లూరి

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** యాదాద్రి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయడానికి సోమవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మోటకొండూర్ రానున్నట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఆదివారం మోటకొండూర్ లో సభ ఏర్పాట్లను పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవనాల శంకుస్థాపన అనంతరం మండల కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభలో మంత్రులు పాల్గొని 350 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తారన్నారు. తర్వాత కాటేపల్లి గ్రామంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అక్కడి నుండే మంత్రులు హైదరాబాద్ తిరుగు ప్రయాణం అవుతారని చెప్పారు.

శంకుస్థాపన, ప్రారంభోత్సవాల సందర్భంగా మోటకొండూర్ మండల కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను సక్సెస్ చేయాలని కోరారు.





# మద్యం టెండర్లకు వేళాయె!

**నేడే నల్లగొండ జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక**

**జిల్లా కలెక్టర్ సమక్షంలో లక్కీడ్రాకు ఏర్పాట్లు పూర్తి**

**నల్లగొండ జిల్లాలో 154 దుకా ణాలకు భారీగా దరఖాస్తులు**

**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ జిల్లాలో ఎక్సైజ్ సంవత్సరం 2025- 27కు సంబంధించి మద్యం దుకా ణాల వేలం సోమవారం నిర్వహిం చేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అందుకోసం నల్లగొండ పట్ట ణంలోని లక్ష్మీగార్డె న్ లో ఎక్సైజ్ శా ఖాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నల్లగొండ జిల్లాలో 154 దు కాణాలకు మొత్తం 4,906 దరఖా స్తులు రాగా సోమవారం ఉదయం 11గంటల నుంచి దుకాణాల వారీ గా లక్కీడ్రా కార్యక్రమాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి సమక్షంలో నిర్వహించనున్నారు. ఒక్కో దుకాణం వారీ గా వచ్చిన దరఖాస్తుల సంఖ్య అ ధారంగా కూపన్లను ఏర్పాటు చేసి డ్రా తీస్తారు. డ్రాలో అదృష్టం ఎవరి ని వరిస్తే వారికే రానున్న రెండేళ్ల పాటు ఆ దుకాణం నిర్వ హించు కునేందుకు అనుమతి మంజూర వుతుంది. లక్కీడ్రాలో ఎంపికైన లై సెన్స్ దారులకు ఈ ఏడాది డిసెం బరు 1, నుంచి 2027 నవంబరు 30 వరకు ఆయా దుకాణాల్లో మ ద్యం వ్యాపారం నిర్వహించు కు నేం దుకు అనుమతిస్తారు.ఇదిలా ఉం డగా నల్లగొండ జిల్లాలో మద్యం దు కాణాలకు గతం మాదిరిగా ఈసారి దరఖాస్తులు తగ్గినా పోటీమాత్రం బలంగానే ఉంది. 154 దుకాణాల కు ఎస్టీలకు 4, ఎస్సీలకు 14, గౌడ సామాజికవర్గానికి 34 దుకాణాలు కేటాయించగా, మిగిలిన దుకాణా లను ఓపెన్ కేటగిరీలో ఉంచారు. జిల్లాలో మద్యం వ్యాపారం ఎక్కువ గా జరుగుతుందని భావించే దుకా ణాలకు టెండర్లు సైతం అదేరీతిలో భారీగా




వచ్చాయి. ప్రధానంగా నల్ల గొండ డివి జన్ లోని దర్వేశిపురం దుకాణానికి 154 దరఖాస్తు లు రాగా, వెలిమినేడు దుకాణానికి 82, కంచనపల్లికి 74 దరఖాస్తు లు వ చ్చాయి. చండూరు, నందికొండల్లో ని దుకాణాలకు అత్యల్పంగా 18 చొప్పున దరఖాస్తులు రాగా, తిరు మలగిరి, నాంపల్లి, మర్రిగూడ, నం దికొండ, నకిరేకల్ దుకాణాలకు 19 చొప్పున, నకిరేకల్, చండూరు, ము నుగోడులోని మూడు దుకాణాలు, హాలియా దుకాణాలకు 20 చొప్పు న, పీఏపల్లి, నకిరేకల్, త్రిపురారం, మర్రిగూడ, నాంపల్లిలోని దుకా ణా లకు 21 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రధానంగా జాతరలు, పారిశ్రామికప్రాంతాలు, పట్టణ ప్రాం తాల్లోని దుకాణాలకు ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఇక్కడ లక్కీడ్రా రూపంలో అదృష్టం ఎవరిని వరించనుందోననే ఉత్కం ఠ సర్వత్రా నెలకొంది.


# కార్తీక మాసం విశిష్టతను భక్తులు తెలుసుకోవాలి

**ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం: ఎర్నేని బాబు**



**ప్రజా దీవెన, కోదాడ :** కార్తీక మాసం విశిష్టతను భక్తులంతా తెలుసుకొని భక్తిశ్రద్ధలతో శివయ్య ను పూజించటం వలన పుణ్యం, సకల ఐశ్వర్యాలు కలుగుతాయిని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు సోమవారం తెల్లవారు జామున కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని శివాలయంలో ఆయన కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం అన్నారు. కార్తీక మాసంలో పూజలు పుణ్యస్నానాలు ఉపవాసాలు ఆచరిస్తే మానసిక ప్రశాంతతతో పాటు ఆయు ఆరోగ్యం కలుగుతాయని పూర్వీకుల మనకు సాంస్కృతి సంప్రదాయాలను తెలియజేశారని మన ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు అయ్యప్ప స్వాముల దీక్షలు విజయవంతం కావాలన్నారు అనంతరం అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# తెలంగాణలో బడుగులకు ఒరిగిందేమీ లేదు





**ఆర్ఎల్డీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ కుమార్**

**ప్రజా దీవెన, నల్లగొండ:** ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో చైతన్యం లేకపోవడం వల్లే ఆగ్ర వర్ణాల ఆధిపత్యం నడుస్తోంద ని మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ (ఆర్ఎల్డీ) రాష్ట్ర అధ్యక్షు డు కపిలవాయి దిలీప్ కుమార్ అ న్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చే స్తూ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా గడి యారం సెంటర్ లోని మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం 98శాతం బడుగు వ ర్గాలే ప్రాణాలు కోల్పోయారని, అ యినా బహుజన తెలంగాణ రాలే దన్నారు. బడుగు, బలహీన వర్గాల కు తెలంగాణలో ఒరిగిందేమీ లేద న్నారు. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు , సంతోష్ రావు అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు సంపాదించారని కల్వకుంట్ల కవిత ఆరోపించారని గు ర్తుచేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇ స్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇ చ్చి ఆయనకు వెన్నుపోటు పొడిచా రన్నారు. వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాల చెందిన అభ్యర్థు లు పోటీచేయాలన్నారు. ఇతర పా ర్టీల నుంచి బీ-ఫాం లభించని వారు తనను సంప్రదిస్తే ఆర్ఎల్డీ పార్టీ నుంచి బీ-ఫాం ఇస్తానని హామీ ఇ చ్చారు. బలహీనవర్గాలు ఏకమైతే నే రాజ్యాధికారం దక్కుతుంద న్నా రు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాల న్నా రు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ప్రైవేట్ పరిశ్రమల్లో 95 శాతం ఉ ద్యోగాలు స్థానికులకు కేటాయించాలన్నారు. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం కింద రూ.5 లక్షలు యువకులకు రుణం ఇవ్వాలని, నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని, నిరు ద్యోగ భృతి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయా లని, మహిళలకు నెలకు రూ.2,50 0 ఇవ్వాలని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా తులం బంగా రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కా ర్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనా రాయణ, ఆర్ఎల్డీ పార్టీ నాయకులు ముద్దం మల్లేష్, నందిపాటి జాన య్య, నర్సింగ్ రావు, సుధాకర్, బీర ప్ప, కోరే సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్య క్షుడు జనార్ధన్ గౌడ్**

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** రాష్ట్రం లోని 14లక్షల మంది కళాశాలల విద్యార్థులకు రూ.5వేల కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రెండేళ్లుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయాల్సి ఉందన్నారు. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్షిప్ పెంచాలన్నారు. ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రెండేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్సు పూర్తయినా కొన్ని యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో పేద విద్యార్థుల చదువు దెబ్బతింటోం దన్నారు.పీసీ కోర్సు చేసిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉ ద్యోగాలు పొందిన, విదేశాల్లో ఉద్యో గాలు వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు చదువుకుంటే సంపన్న వర్గాల దోపిడీ పాలన అంత మవుతుందని భయప డుతున్నారని, పేదల్లో చైతన్యం పెరిగి రాజ్యాధికారం దిశగా ఉద్య మాలు వస్తాయని అగ్రవర్ణ పాల కవర్గాలు భయపడుతున్నాయని విమర్శించారు. పెరిగిన ధరల ప్రకా రం విద్యార్థుల మెస్ చార్జీలు, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఏడాదికి రూ.5,500 నుంచి రూ.20వేలకు, ఇంజినీరింగ్, పీజీ విద్యార్థులకు రూ.6,500 నుంచి రూ.20వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ యువజన సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగ్ నరేష్ గౌడ, కన్నబోయిన రంజి త్యా దవ్, జక్కల పరమేష్, ఆవుల ప్ర శాంత్, సతీష్, పృధ్వీరాజ్, అంద రాకేష్. ఎర్రబోయిన గణేష్. నిఖిల. తదితరులు పాల్గొన్నారు.

